# తెలిసిన రహస్యం

వీరాజీ



పొలాలమీదుగా వీచే కుచ్చెళ్ళను సర్దుకుని కూచుంది సుహాసిని ఆవేశంగా దిగంతంలోని క్షితిజరేఖను చూస్తూ, ఇసుకలో వేలుంచి గీతలు గీస్తున్నది జగన్నాథం ఎదుట భార్య ఉదాసీనతకు ఆందోళన వెల్లరేగింది అతగాడు ఒద్దున, విరిగి వెనక్కి జారుతుంటున్న కెరటాలను పరికిస్తున్నట్లు రెండు క్షణాలు ఆవేశంగా వాటికేసి చూసి "అదికాదు సుహాసినీ!" అన్నాడు

సుహాసిని ఏమీ అనలేదు "ఏది కాదు?" అన్నట్టు, కనీసం తనకేసి చూసి, కనుబొమలు ఎరిచినా, తను చెప్పదల్చుకున్న నాలుగు మాటలూ చెప్పుకునేవాడే జగన్నాథం కాని ఆ పిల్ల, శిలా ప్రతిమలాగ అలాగే కూర్చుని, తను గీసిన గీతల లోని గూఢార్థం కోసరమా అన్నట్టు, ఆవేశంగా చూస్తున్నది ఆమెరూపం సమ్మోహనంగానే ఉంది గాని—ఆ క్షణంలో జగన్నాథం అహంకారం దెబ్బ తిన్నది

అసలు మధ్యాహ్నం అతగాడు ఆమెను పిలిచి "చూడు సుహాసినీ, మనం సాయంకాలం బీచ్‌కి వెళదాం" అన్నప్పుడే "నీతో ఒక విషయం మాట్లాడాలి" అని తెలియబరచినప్పుడే, ఆపిల్ల నిరుత్సాహపడడం అతగాడు గ్రహించేడు. అయినా తప్పదుగనుక—

"మనిద్దరం తప్ప మరెవ్వర్నీ పిలుచుకురాకూ" అని కూడా చెప్పేడు

క్షణాలు నిశ్శబ్దంలో కరిగి—చీకటితెరలు వాలుతున్నాయి తటపటాయించిక జగన్నాథం చెప్పేడు.

"చూడు సుహాసినీ! నాన్నగారిసంగతి నీకు తెలిసిందేకదా! ఆయనకి పిసినారితనం—మువ్వనాలి తనం ఉన్నాయని చిన్నవాళ్ళం మనం అనకూడదు

సుహాసిని వదినె పుట్టింటివారు అల్లుడికి రేడియో కానుకగా ఇచ్చారు. తన తండ్రిమాత్రం అల్లుడికి ఏమీ ఇవ్వలేకపోయాడు. సుహాసిని అవమానంతో కుంగిపోయింది.

గాని—యిటువంటి విషయంలో మాత్రం ఆయన మొదట్నించి సంప్రదాయం, పరువుప్రతిష్టలూ వీటిమీదనే ధ్యాన ముంచుతారు ''

"తనకొడుకు అత్తవారియింటికి పోయి ఉత్త చేతులతో తిరిగి వస్తే అందులోను—పెద్ద పండుగకి వెళ్లినవాడు నలుగురూ ఏమనుకుంటారు ? అనేదే ఆయన బెంగ" ఆ నాలుగు మాటలు అనేసింతర్వాత తలమీదనుంచి ఎంతో బరువు దించినట్లయింది జగన్నాథానికి

అతగాడు అత్తవారింటికి భార్యతో సహా పండగకి వచ్చాడు మామగారు చేసేది గుమాస్తాగిరీ అవడంచాత—యిప్పుడు యిదివరకు అనుకున్నట్లు గడియారం కొనిపెట్టే ఛాయలేమీ అగుపించడంలేదు జగన్నాథం ఉద్యోగం పెద్దదే చేస్తున్నాడు అతగాడి తండ్రి హోదా ఉన్నవాడే కూడాను కాని ఒకసారి సుహాసినితల్లి స్పష్టంగా అన్నమాటలు జగన్నాథంతండ్రికి చక్కగా జ్ఞాపకం ఉన్నాయి

ఆమె సందర్భమొచ్చి అన్నది "మా అల్లుడికి వారు (అంటే ఆమె భర్త) గడియారాలలో మాంచి ఖరీదైనదాన్ని కొందామనుకుంటున్నారు ఒహాశా రేపు పండగకే నేమో"—

అప్పుడు జగన్నాథం ఆ ఆశతోనే వచ్చేడు అతగాడి తండ్రి ఆ పట్టుదలమీదే కొడుకునీ, కోడలినీ పండుగకని యిల్లు కదలనిచ్చెడు

జగన్నాథం, సుహాసిని ఏమీ మాటాడకపోవడంతో పరిస్థితులను యింకో రకంగా ఎదుర్కోందా మనుకున్నాడు భార్యకేసి రెండు క్షణాలు తదేకంగా చూసి "మీ అన్నయ్యకి వాళ్ల అత్తగారు పెట్టిన రేడియో చాలా ఖరీదైనది అనుకుంటాను ?" అని భోగట్టాగా అడిగేడు

"అవునుకాబోలు మొత్తానికి ఖరీదైనదేనట"—ఎక్కణ్ణించో మాటాడుతున్నట్లున్నాయామె మాటలు

"చూశావా ?" తను కూర్చున్న భంగిమ మార్చుకుని, కంఠస్వరం కాస్త హెచ్చించి అన్నాడు జగన్నాథం

"రిటైరైపోయి దమ్మిడీ సంపాదనలేకుండా కూచున్నా వాళ్ల మామగారికి మీ వదినె కాపురమంటే ఎంత శ్రద్ధోను "—

సుహాసిని నొచ్చుకున్నది "అంటే , మీ ఉద్దేశం మా నాన్నగారికిమాత్రం తన కూతురి సంసారంధ్యాస లేదంటారు ఆయన కన్న కూతురికాపురంలో నీళ్లు పోస్తారంటారు ?" ఎర్రగా చూసి, ఎర్రనైన మోహం అంతలో దించుకుంది

జగన్నాథంకూడా ఆమెను సూటిగా చూసే ప్రయత్నంచేసి, "నేను ఎందుకంటాను ? కాని ఎవరేనా అంటారనుకో నేను అడ్డుపడగలనా ?"

అతగాడి మాటల్లో వచ్చిన "ఎవరేనా ?" అన్న మాటల కర్థం—తన మామగారేనని సుహాసినికి తెలుసు కాని ఏం చేయగలదు ? వస్తున్నప్పుడు పుట్టింట నలుగుర్నీ చూద్దామన్న ఉబలాటమే ఎక్కువ ఉన్నదిగాని చిక్కులు తలెత్తుతాయన్న జ్ఞానమే రాలేదు

అసలు జగన్నాథం యింత పట్టుదల, మంకుతనం పడుతా డనుకోలేదు తను కాని అది ఎందుకో కూడా యిప్పు డాపిల్లకి తెలుసు

సుహాసిని అన్నయ్య రామం, పండగకి అత్తవారింటికి వెళ్లలేదు అందుకు కారణం వాళ్లు రెండేళ్ళుగా జరిపింతాలు పెడుతున్న రేడియో కొని ఇవ్వకపోవడమే సుహాసిని తనభర్తతో బండి దిగేసరికి మొదట వదినె ఎదురొచ్చింది

"నువ్వు దర్శనమిస్తా వనుకోలేదు" అన్నది నవ్వుతూ సుహాసిని

"ఏం చెయ్యను ? మీ అన్నయ్యగారు హుకుం వేసేరు" అన్నది నవ్వుతూ వదినె "ఎందుకని" అడగలేదు సుహాసిని కాని, తర్వాత తెలుసుకుంది అన్నయ్యకి మామగారు పెడతారన్న రేడియోనే అందుకు కారణం అని

జగన్నాథంకూడా తనను తీసుకుని రాకుండా అలిగితే బాగుండునో ననుకుంది సుహాసిని తన తండ్రి ఆర్థికపరిస్థితులు చాలా దిగజారిపోయి ఉన్నాయి అది చూస్తూ తాను గడియారంగురించి నిలదియ్యలేదుకదా ? అదేమాట అందామనుకుంది భర్తతో కాని ఆ ఉదయం మరో సంఘటన జరిగింది అటుతర్వాత ఆ పిల్లకి భర్త ఎదుట పడ్డానికే తల తీసినట్లుంది

రామం మామగారు ఆవేళ ఉదయమే రేడియో సరికొత్తది — లైసెన్సుకుకూడా డబ్బు కడుతూ పంపించేశాడు తన కళ్లముందరే అన్నయ్య స్నేహితుడు వచ్చి "ఇదుగోరా రామం ! మీ మామగారు యీ 'రేడియో' నీకు అప్పజెప్పమన్నారు పాపం నువ్వు మీ ఆవిడా రాలేదని ఆయన ఎంతో నొచ్చుకున్నారు—ఇక మీ అత్తగారైతే మీ అమ్మగారితో మరీమరీ చెప్పమన్నారు — ఎలాగైనా అల్లుణ్ణీ, కూతుర్నీ—పండగనాటి సాయంకాలానికేనా పంపమని" అంటూ రేడియో యిచ్చేడు

అన్నయ్య గర్వంగా వదినెకేసి చూశాడు వదినె తనకేసి అమ్మకేసి చూసింది—అన్నయ్య అన్నాడు "లాభంలేదే అల్లుడివాడికి మొహమాటం ఉండకూడదు అందుకనే భామామణీ మీ నాన్నగారికి అయిదొందలు వదలగొట్టేశాం"—

ఆనవ్వు వదినె కెంత ఆనందాన్ని—గర్వాన్ని యిచ్చిందో తనకంత గుండెల్లో ముల్లులాగ గుచ్చుకుంది అదే సమయంలో జగన్నాథం స్నానం చేసి అక్కడికి వచ్చేడు అతగాడిచెవుల్లో తన మామగారు కొడుకు ప్రయోజకత్వాన్ని మెచ్చుకుని నవ్విన నవ్వు పడింది సుహాసిని ఆ సంఘటన తప్పించలేకపోయింది అయినా భర్తకి తన యింటి దుస్థితి చెప్పాలనే ప్రయత్నంలోనే "నిజంగా మావాళ్లు చాలా యిబ్బంది పడుతున్నారండీ" అన్నది ఎట్టకేలకు నోరువిప్పి

"నిజమే పరిస్థితులు బాగున్నాయని నేనూ అనను కాని మీ అన్నయ్యమాత్రం తన మామగారివట్ల ఏమాత్రం కరుణ సానుభూతి ప్రకటించేడు ? నా పరువు కాపాడాల్సిన బాధ్యత అతగాడిమీద లేదా !" భర్తమాటలకి సుహాసిని కన్నీళ్లు కార్చేదేగాని వాటి ప్రయోజనం ఏం ఉండదని ఆ పిల్ల ఎరుగును మెల్లిగా అన్నది

"లేదండీ ! పాపం అన్నయ్య నా చేతులు పట్టుకొని మరీ బ్రతిమాలుకున్నాడు చెల్లీ ! నన్ను క్షమించమ్మా ! "లోను" యిప్పుడు యివ్వమన్నారు వచ్చేనెల యిస్తారు అప్పుడు ఏదో విధంగా "నని"

ఆ మాటలతో జగన్నాథం వెటకారంగా నవ్వేడు. "అందుకనేకదూ ? రేడియో యిల్లు వెతుక్కుంటూ వచ్చింది మరి తను తన భార్యను పుట్టింటికి పంపకుండా ఎందుకు ఉంచేశాడు ?"

సుహాసిని జవాబు చెప్పలేదు

జగన్నాథమే పూర్తిచేశాడు "ఎందుకనో తెలుసా ? మీ నాన్నగారు వద్దన్నాడు మరి మా నాన్నగారికే నన్నమాట ఆమాత్రం హక్కులేదు ? అదీగాక మా నాన్నగారి నైజం మవ్వెరుగుదువుగా !"

తలవూపింది సుహాసిని "మరోసారి అడుగుతానండీ" అన్నది కన్నీళ్లు నాపుకుని—

"సరే ఏదో నువ్వు చెయ్యి గాని .. నేను రేపు ఉదయం వెడుతున్నాను మా నాన్నగారు థంపేస్తాడు" అంటూ లేవబోయాడు జగన్నాథం

సుహాసినికి ఏమనాలో తోచలేదు ఏం చెయ్యాలో తెలియలేదు "సరే ! పండుగపూట ఉదయమే వెళ్లిపోతారన్నమాట అంతేనన్నమాట నేనా సముద్రంలో పడతాను "

జగన్నాథం ఆమెను పట్టుకున్నాడు

"అదికూడా ఎందుకు ? అప్రదిష్ట . పద" అన్నాడు ఆమెను ఎనిమిదిగంటలరాత్రి చీకట్లో రోడ్డు వేపు నడిపిస్తూ

"నీకు తెలీదా ? నీమీద నాకెంత యిది వుందో సుహా !" జగన్నాథం దూరాన వీధిస్తంభాలనించి బలహీనంగా వచ్చి తమమీద వాలుతున్న నీరసమైన వెలుగులో బరువుగా భార్యను నడిపిస్తూ అన్నాడు. " కాని నాన్నగారు, అమ్మా నిన్ను ఎంత నీచంగా చూస్తారు ? మన యిద్దరం కలిసి వెడితే అందుకనేనా, నేను ముందుగా పోవాలి"

భార్య ఏడుస్తున్నదని తెలుసు జగన్నాథానికి— కాని ఏం చేయగలడు ? కనీసం తా నేం చేయలేనని అతగాడి ఉద్దేశం

(45-వ పేజీ చూడండి)

# తెలిసిన రహస్యం

(17-వ పేజీ తరువాయి)

## 2

టిఫిన్‌వేళ దాటి రెండుగంటలు పైనయినా యింటి అల్లుడు కూతురు రాలేదేమా అని యింటిల్లిపాదీ గాభరాపడుతున్నప్పుడు యిల్లు చేరుకున్నారు సుహాసిని జగన్నాథం దంపతులు

గడపలోపలికి అడుగు వెయ్యగానే ధుమధుమ లాడుతూవున్న జగన్నాథం గదిలోకి పోగా, యిష్ట జనపరివారం మధ్య సుహాసినిమాత్రం మిగిలింది

వదిన వచ్చి చెయ్యి వేసింది భుజంమీద "సినిమాకిగాని వెళ్ళేరేమో అనుకున్నా" నంది అమె—చెయ్యి పాముపడగలా అనిపించింది సుహాసినికి

"ఊహూ అదొక్కటే తక్కువ దేనికైనా పెట్టిపుట్టాలమ్మా వదినా నీకుమల్లే !" అన్నది వదినె అంత తెలియనిదేం కాదు మరి మాటాడలేదు

జగన్నాథం ఆరోజు రాత్రి వంట్లో ఏమీ బాగులేదన్నాడు పేరుపేరున వరసగా అందరూ వచ్చి బ్రతిమాలేరు

"బాగుంది నాకేం మొహమాటం అలాంటివాణ్ణయితే యింటిదగ్గరే ఉండిపోనా మా రామంబావలాగ నావంట్లో బాగులేదు నాకు రెస్టు కావాలి"—మాటలు సందర్భం యివే మారేయి తప్ప అర్థం అదే వచ్చేటట్లు అందర్నీ తిరగ్గొట్టేడు


సుహాసిని ఏమీ అనలేదు ఏమన్నా అదినిప్పు మీదనెయ్యే అవుతుందని ఆపిల్లకి తెలుసు మర్నాడు ఉదయం పండుగపూటా భర్త తన పరువు తనకన్నవారి పరువు దక్కనివ్వడన్న బెంగే ఎక్కువయ్యింది తండ్రితో ఏమంటుంది ?

ఇల్లు లేదు ఒకసారి తనఖాపెట్టేసేడు గనుక మరి అప్పురాదు ఉద్యోగంలోనా లోను అయిపోయింది ఇంకా యిద్దరు ఆడపిల్లలు ఎదుగుతున్నారు తండ్రి నేమని అడగాలి ?

భర్తమంచందగ్గరే కూచుని పక్కమీద తలపెట్టుకుంది వ్యధాభారంతో నిద్రలోకి జారిపోయింది

జగన్నాథం అలకపాన్పు స్వీకరించాడేగాని ఆరోగ్యం చక్కగానే ఉందిగదా ? నిద్ర ఎలా పడుతుందిమరి ఏవో ఆలోచనలు తండ్రి తనను భార్యను ఎంత చిన్నతనం చేస్తాడోనని భయం యిత్యాది ఆందోళనలతో అటు యిటూ భార్యకంటపడనంత జాగర్తగానే ప్రక్కమీద దొర్లేడు

"అయ్యో ! నా సంస్కారం యింతలా దిగజారిందే పాపం యింటిల్లిపాదీ బ్రతిమాలేరు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్,




రెమి టూత్ పేస్ట్ వాడడం మొదలుపెట్టండి. దాని విలువైన నురుగు దంతములను బాగుగా శుభ్రపరుచును దానికి కమ్మని వాసన గలదు. వాడిన తరువాత చాలాసేపు ఈ వాసన నోటి నంటిపెట్టుకొని వుండును రెమి పండ్ల పొడి కూడా లభించును

రెమి ప్రొడక్ట్సు, ఇండియాలో తయారు

P 934.

రెమి హాస్య నాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోను 41 72 మీటర్ల మీద సా॥ 6–30 నుండి 6–45 గంటలవరకు వినండి



SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET MADRAS 21. GRAMS ORCAS (ESTD 1946) PHONE 55357
(ADVT PERMITTED UNDER G O MS NO 1121 HEALTH)



మద్రాసు ఏజెంట్లు మెసర్సు బలభాయ్ & కంపెని మద్రాసు
ఎగుమతి వివరాల కన్నిటికీ మెసర్సు ఎం ఎం ఖంభట్ వాలా అహమ్మదాబాద్
వారిని సంప్రదించండి స్టాకిస్టులు శ్రీకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్సు, పాలకొల్లు రోడ్, శ్రీకాకుళం మెసర్సు గుండ అక్కిరాజు & సన్సు, భీమవరం

# తెలిసిన రహస్యం

కదా ? పాపం అందరూ నొచ్చుకుని ఉంటారు" అనికూడా ఒకటి రెండుసార్లు అనుకున్నాడు

అవతలికి పోవాల్సిన అవసరం వచ్చింది మెల్లిగా లేచేడు భార్య పక్కమీద తలపెట్టి పడుకుంది ఇంతపిసరు చడి లేకుండా లేచేడు "మళ్లీ యిది లేచిందో . యింటిల్లిపాదీ లేస్తారు ఏ డాక్టరు దగ్గరికో పరిగెడతారు అంతా పార్సు" అనుకొని సద్దుచేయకుండా తడుముకుంటూ గుమ్మం దాటేడు పిల్లిలాగ అడుగులువేసి వరండాలోకి వచ్చేడు

ప్రక్కగదిలో దీపం వెలుగుతున్నది ఔను. మరి రామం, భార్య పండుగంతా వాళ్లదే రామం ఎంత గర్వంగా ఉంటాడు అతని భార్య ఎంత గర్వంగా రేపు పుట్టినింటికి వెడుతుంది

తాపీగా నాలు గడుగులు ముందుకు వేసేడు. అనుకోకుండా, అనవసరమైన కుతూహలం కలిగింది గది లోపల్నించి మాటలు వినిపిస్తున్నాయి. గది బయటమాత్రం చీకట్లు అలుముకున్నాయి కిటికీలోనుంచి పడే వెల్తురు చారతప్ప అంతా చీకటి నిశ్శబ్దం

"అదేమిటండీ ! మా నాన్నకి మనం రావాలని లేదూ ?" అది భార్యగొంతు "ఔను" అన్నది రామంగొంతు గంభీరంగా

'మరి రేడియో ఎందుకు పంపించేడని ?" ఆమె రెట్టించింది రామంనవ్వు విచిత్రంగా ఉంది.

"అయితే నువ్వు నిజంగా మినాన్న పంపించిన రేడియో అనుకుంటున్నావు ?" అతగాడి గొంతులో వింతధ్వని ఉంది

"మరి మీ నాన్నగారు అదే గనక లేకపోతే నన్ను గడప దాటనివ్వను ... వాళ్లను గడప తొక్క నివ్వను అన్నారుగా ... "

"ఓసి ! పిచ్చిదానా .... రెండువేపులా నలిగి పోయేవాణ్ణి నేనున్నానుగా నా కర్మ లేదా అది నా ప్రయోజకత్వం అనుకో" అన్నాడు రామం

బహుశా రామం భార్యను దగ్గరిగా అదుముకున్నాడేమో "అబ్బ ఉండండి" అన్న తర్వాత మళ్లీ ఆమెగొంతుకే వినిపించింది "అంటే ?"

"అంటే" రామం చెప్పేసేడు "అది నేను మా చెల్లెలు కోరినట్లు ఏదో బహుమానం కొందామని పుచ్చుకున్న లోనుతో కొన్న రేడియో " రామం కంఠం గద్గదికమైంది "ఏం చేయను . ఏ దుఃఖం మీవాళ్ల బలహీనత, మావాళ్ల డెప్పిపొడుపులు నన్ను యిలా చెయ్యమన్నాయి"

"అమ్మయ్యో, ఎంతమాట ?" అనేటంత భార్యను రామం నోరుమూసిన శైశం కూడా జగన్నాథం కర్ణేంద్రియాలకు సోకింది

జగన్నాథానికి చిరుచెమట పోసింది వాళ్ల మాటలు వినడం వాటి మంచిచెడ్డలగురించి అతగాడు ఆలోచించలేదు అతని ఎద నెవరో పొడిచి పొడిచి ఏవో ప్రశ్న లడిగినట్లయింది

"మీ రెంత మంచివారండీ" అంటూ రామం భార్య రామాన్ని మెచ్చుకుంది అతగాడి కది స్వర్గంకాదా ? ప్రపంచ విజేతలా ఫీలై వుంటాడు రామం

"మరి మరి" కోపంతో జగన్నాథం రెండు పిడికిళ్లు బిగించేడు కాని రెండు క్షణాల్లో అది కరిగిపోయింది

అవును రామం స్వార్థపరుడే కావచ్చును ? స్వార్థాని కర్థాలు, భార్యను ఆనందపర్చటం తల్లి దండ్రులను ఆనందపర్చడం అత్తమామలను సంతోషపెట్టడం యివే అయితే రామం స్వార్థ పరుడే

జగన్నాథానికి సిగ్గేసింది తనేనా ? సుహాసినిని ప్రేమించడంలేదు ? వెనుదిరిగి ఒక్క ఉరుకున గదిలోకి వెళ్లి భార్యను కౌగలించుకొని తన రహస్యం కనిపెట్టేనని చెపుదా మనుకున్నాడు ఐతే అత వలా చేయలేదు అడుగులో అడుగు వేస్తూనే గదిలో అడుగుపెట్టేడు మంచంమీద భార్య దగ్గరిసా కూచుని ఆమెతల నిమిరేడు

"సాదే ముప్పాతిక జీతగాడు మీ అన్నయ్యకి మహా అయితే లోను ఐదొందలు యిస్తారేమో నాకు ఎంత యిస్తారంటావు ?" అని గొణు క్కున్నాడు

ఉలిక్కిపడి లేచింది సుహాసిని కళ్లు పిడ్చి పిడ్చి వాచిపోయేయి "ఏవండీ !" అని గాభరా పడిపోయింది జగన్నాథానికి నిజంగా సిగ్గేసింది

"చూడు సుహా !" అన్నాడు గట్టిగా ఆపిల్లకు ఊపిరిసలపనివ్వకుండా తనదగ్గరకు తీసుకుని

"నేను నేను .. "

"మీకోసరం పాలు తెచ్చేను అయ్యో మర్చిపోయానంటూ" భర్త చేతుల్లోనించి విడి పించుకుని గ్లాసందుకుంది సుహాసిని

"నువ్వు భోజనం చేయలేదుకదూ ?" అన్నాడు జగన్నాథం భార్యకళ్లల్లోకి ఆశగా, ప్రేమగా తృప్తిగా చూసి

"మీరు చేశారా ?" అడిగింది సుహాసిని పాల గ్లాసు నందిస్తూ

ఆ యిద్దరూ పాలు పంచుకున్నారు

"మంచికో, చెడ్డకో మంత్రోపదేశం అయ్యింది నాకు రహస్యం తెలిసింది" అన్నాడు జగన్నాథం

"మీరు ఏమంటున్నారో నాకుమాత్రం భయంగాఉంది సుమండీ "

భార్యను సాధ్యమైనంత చేరువుగా చేర్చుకుని "ఎందుకూ ? నేను వెళ్లనుగా " అన్నాడు భర్త—ఆ పిల్లకి ఆశ్చర్యం పోడానికేనా అవకాశంలేదు

★


మీ కిష్టమైన నూనెల్లోనొసపెట్టుడు
కాష్మీర్-కుసుం
కేశములను పెరిగించును అకాలనెరసుపమాన్పును.
చరుమ ఉపద్రవములకు
సాంటలక్స
ములాము
చరుమ అపాయములకు
"కోడి" మార్కు శ్రేష్ఠమైన ఉదువత్తులు, సువాసనలు & ఫ్లవర్ డస్ట్ పెట్టెలకు
నంజనగూడు వంటఖాడి & అపూర్వ ఔషధములు ● ●
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కంపెనీ, మదరాసు. [హైదరాబాద్, విజయవాడ]
నంజనగూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.





రంగు వేయండి !

రంగు వేయండి !!

కర్రసామానుకు

రంగు వేయండి !!!

మంచి పేరుపొందిన తయారుగానున్న రంగు గత 50 ఏండ్లకు పైగా దానికదే సాటి ఏలనన —

● మెత్తగా కాటుకలా నూరబడి, ప్రత్యేకమైన వార్నిష్ చేర్చ బడ్డందున సులభంగా అంటుకొని దీర్ఘకాలముండును,
● గట్టిగా పట్టివుండి, మంచి నిగారింపు నిచ్చును,
● లోపట్లు, బయట కూడా వేయవచ్చును,
● ఘనమైన 26 రంగులలో లభించును.

పూర్తి వివరాలకు మా డాటాషీట్ నెం డి యన్ 1-3 60 కోరండి పోస్టు బాక్సు నెం 68, కలకత్తా - 1కు వ్రాయండి

SHALIMAR PAINT

షాలిమార్ సూపర్‌లాక్ సింథెటిక్ ఎనామెల్
తయారుచేయువారు

SHALIMAR PAINT

JWTSPW 615 TEL